క్లుప్తంగా

రావణ దహన ప్రక్రియలో వివాదం

ఇబ్రహీంపట్నం: దసరా పండుగను పురస్కరించుకొని రావణ దహనం నేపథ్యంలో ఇరువర్గాల మధ్య స్వల్ప వివాదం నెలకొంది. ప్రతిమను కాల్చొద్దంటూ ఒక వర్గానికి చెందిన కొందరూ అభ్యంతరం తెలపడంతో పరిస్థితులు ఉద్రిక్తతకు దారితీశాయి. వివరాలు ఇలా ఉన్నాయి. పోచమ్మ ఆలయం బస్తీలో ఏర్పాటు చేసిన దుర్గమాత మండపం వద్ద రావణాసురిడి ప్రతిమను దహనం చేసేందుకు నిర్వాహకులు సిద్ధం కాగా.. కొందరు స్థానికులు తమ దేవుడిని ఎలా దహనం చేస్తారని ప్రశ్నించారు. దీంతో కొంత అలజడి రేగినప్పటికీ.. వెంటనే పోలీసులు జోక్యం చేసుకున్నారు. ఆందోళనకారులను చెదరగొట్టారు. ఈ ఘటనపై బస్తీ వాసులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం దహన కార్యక్రమం నిర్వహించారు.

స్నేహితురాళ్లకు చేయూత

మంచాల: భర్తను కోల్పోయిన స్నేహితురాళ్లకు కొందరు అండగా నిలిచారు. మండల పరిధి ఆరుట్ల గ్రామానికి చెందిన (2006- 2007 పదో తరగతి బ్యాచ్) బూర నిర్మల, నూకం కవితల భర్తలు చనిపోయారు. చిన్న తనంలోనే వారి బతుకల్లో చీకట్లు కమ్ముకోవడంతో కలత చెందిన బాల్యమిత్రులు.. ఆపన్నహస్తం అందించారు. రూ.64 వేలు ఆర్థిక సహాయం చేశారు. భవిష్యత్తులోనూ ఆదుకుంటామని భరోసా కల్పించారు.

ఘనంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి పుట్టినరోజు


వేడుకల్లో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం: ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. దసరా రోజున తొర్రూర్ క్యాంపు కార్యాలయంలో ఎంఆర్‌ఆర్ యువసేన, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, బంధుమిత్రుల మధ్య కేక్‌కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే అభిమానులు.. ఆయనతో తల్వార్ పట్టించి, గుర్రపు బండిలో ఊరిగించారు.

లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి నివాళి


నివాళులర్పించిన నాయకులు

హుడాకాంప్లెక్స్: లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని గురువారం సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, తదితరులు మాట్లాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని వారు సూచించారు.

ఎంపీని కలిసిన కమలనాథులు


ఎంపీ డీకేతో నాయకులు

షాద్‌నగర్: దసరాను పురస్కరించుకొని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణను నగరంలోని ఆమె నివాసంలో బీజేపీ షాద్‌నగర్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, విజయభాస్కర్, నర్సింహ్మా, శివారెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, గణేశ్, శంకర్, మహేశ్, అనిల్‌కుమార్, రంగయ్య, బాల్‌రాజ్, తిరుపతి, రాజు నాయక్ తదితరులు ఉన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

ఎమ్మెల్యే సబితారెడ్డి

మొయినాబాద్‌రూరల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీఆర్‌ఎస్ శ్రేణులకు మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి పిలుపునిచ్చారు. దసరాను పురస్కరించుకొని పార్టీ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్‌రెడ్డి.. ఎమ్మెల్యేను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆమనగల్లు: అమ్మవారి శోభాయాత్రలో ప్రజలు


కడ్తాల్: మైసిగండిలో పూర్ణాహుతి


ఆమనగల్లు: రావణాసురుడి ప్రతిమతో ఉత్సవకమిటీ సభ్యులు


ఇబ్రహీంపట్నం: దుర్గామాత శోభాయాత్ర


ఆమనగల్లు: వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో విజయలక్ష్మీదేవి


కడ్తాల్: మైసిగండిలో రాజరాజేశ్వరిగా అనుగ్రహించిన అన్నపూర్ణేశ్వరి దేవీ


కడ్తాల్: అమ్మవారి ఊరేగింపులో భక్తజనం


ఇబ్రహీంపట్నం: అయ్యప్ప స్వామి సన్నిధిలో కొలువైన అమ్మవారు


మద్దుల: కోళ్లపల్లి గ్రామంలో..


ఆమనగల్లు: కుంకుమార్చన చేసిన మహిళలు


ఆమనగల్లు: పూజా కార్యక్రమంలో భక్తజనం


మంచాల: జాపాలలో అలయ్ బలయ్


యాచారం: నక్కర్తమేడిపల్లిలో జమ్మిచెట్టుకు..

కనుల పండువగా విజయదశమి

సమస్త విజయాలకు సంకేతంగా భావించే విజయదశమి పండుగ గురువారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయాలు భక్తజనంతో కిటకిటలాడాయి. ప్రజలు నూతన వస్త్రాలు ధరించి శమీచెట్టుతో పాటు దేవతామూర్తులు, వాహనాలు, ఆయుధాలకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం పాలపిట్టను దర్శించుకొన్నారు. అమ్మవారి రథాలను ఊరేగించారు. నిర్ణీత ప్రాంతంలో భారీ రావణాసురుడి ప్రతిమలను దహనం చేసి సంబురాలు చేసుకొన్నారు. ఒకరినొకరు అలైబలై చేసుకొన్నారు. బంగారం(జమ్మి) ఇచ్చిపుచ్చుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

–సాక్షి, నెట్‌వర్క్


ఆమనగల్లు: రావణాసురుడి ప్రతిమ దహనం


ఆమనగల్లులో..

11 చీరలు.. రూ.13 లక్షలు

వేలంలో అమ్మవారి చీరలను కైవసం చేసుకున్న భక్తులు

షాద్‌నగర్: నవరాత్రులు పూజలందుకున్న దుర్గాదేవి చీరలను వేలం పాటలో భక్తులు పోటీ పడి దక్కించుకున్నారు. ఫరూఖ్‌నగర్ మండలం మధురాపూర్ గ్రామంలో ప్రతిష్ఠించిన అమ్మవారి నిమజ్జనం సందర్భంగా.. శుక్రవారం చీరలను వేలంగ వేయగా.. బొమ్మ అనిత భిక్షపతిగౌడ్ దంపతులు రూ.1,01,116, లక్నాపురం ఇందిరా రాంరెడ్డి రూ.1,01,116, లిఖిత శ్రీనివాస్ రూ.1,16,116, పి. భారతమ్మ పద్మారెడ్డి రూ.1,41,116, లక్నాపురం రామేశ్వరమ్మ దామోదర్‌రెడ్డి రూ.1,31,116, మల్కగారి పావని వెంకట్‌రెడ్డి రూ.1,11,111, లక్నాపురం వసంత బుచ్చిరెడ్డి రూ.99,999, శ్రావణి వెంకట్‌రెడ్డి రూ. 2,01,116, బొమ్ము లక్ష్మమ్మ నర్సింహులు రూ.1,21,116, కేతావత్ కవిత జైహింద్ రూ.75,116, అనుసూయమ్మ రూ.1,11,111లకు చీరలను కైవసం చేసుకున్నారు.


భక్తులకు చీరలు అందజేస్తున్న నిర్వాహకులు

మొత్తం 11చీరలకు రూ.13 లక్షల 55,149 సమకూరాయని నిర్వాహకులు తెలిపారు. అనంతరం గ్రామంలో పురవీధుల గుండా అమ్మవారిని ఊరేగించారు.

అంబులెన్స్‌ల ప్రారంభం

షాద్‌నగర్: ఆపదలో ఉన్న వారికి తక్షణ వైద్య సహాయం అందించి, ఆస్పత్రులకు తరలించేందుకు అంబులెన్సులు ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శంషాబాద్ లిమ్స్ ఆస్పత్రి.. షాద్‌నగర్‌లో ఉచిత సేవలు అందించేందుకు నాలుగు అంబులెన్స్‌లను ఏర్పాటు చేసింది. శుక్రవారం వాటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో నాయకులు బాబర్‌ఖాన్, చెన్నయ్య, విశ్వం, తిరుపతిరెడ్డి, బస్వం, శ్రీకాంత్‌రెడ్డి, ఇబ్రహీం,


అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

ఖదీర్, ముబారక్, పెంటయ్య, అశోక్, రవికుమార్, రాజేందర్‌రెడ్డి, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ సిద్ధాంతం.. ప్రపంచ దేశాలకు ఆదర్శం

'జాతిపిత మహాత్మాగాంధీ(మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ) అహింసా సిద్ధాంతం ప్రపంచ దేశాలకు ఆదర్శం. సత్యం, అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం ప్రసాదించిన మహనీయుడు. ఆయనను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి' అని వక్తలు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు సకల జనులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

– సాక్షి, నెట్‌వర్క్


కడ్తాల్: గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి


ఆమనగల్లు: జాతిపిత విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

దర్గాలో ఎమ్మెల్యే వీర్లపల్లి ప్రత్యేక ప్రార్థనలు

కొందుర్గు: మండల కేంద్రంలోని హజ్రత్ సయ్యద్ రహమతుల్లా దర్గాలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చాదర్లు కప్పి పూలతో అలంకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు సయ్యద్ సాదిక్, ఫయాజ్, ఇబ్రహీం, జహంగీర్, ఇసాక్, ఇస్మాయిల్, మెహరాజ్, మతీన్, హర్షద్, ఐదర్‌గోరీ, లయిక్, హలీం, పురుషోత్తం రెడ్డి, రామయ్య గౌడ్, పైల్మాన్, మానయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి


ఎమ్మెల్యే సబితారెడ్డికి వినతి పత్రం అందిస్తున్న కటికపల్లి వాసులు

కందుకూరు: తమ గ్రామానికి వెళ్లే రహదారి గుంతలమయంగా మారిందని, ఆర్టీసీ బస్సు సర్వీసు కూడా నిలిపేశారని వివరిస్తూ కటికపల్లి వాసులు శుక్రవారం ఎమ్మెల్యే సబితారెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. సమస్య పరిష్కరించాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నూకం నరేష్‌ముదిరాజ్, ఎంట్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

చల్లంగ చూడమ్మ.. మైసమ్మ


అమ్మవారికి క్షీరాభిషేకం చేస్తున్న వంశీచంద్‌రెడ్డి తదితరులు


మైసమ్మకు పూజలు చేస్తున్న భక్తులు, నాయకులు

భక్తజనంతో కిటకిటలాడిన మైసిగండి ఆలయం

కడ్తాల్: విజయదశమిని పురస్కరించుకొని మండల పరిధి మైసిగండి మైసమ్మ ఆలయం భక్తజనంతో సందడి నెలకొంది. గురు, శుక్రవారం వేలాది మంది అమ్మవారిని దర్శించుకొన్నారు. భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. చల్లంగా చూడమ్మా అంటూ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో తమతమ వాహనాలకు పూజలు చేయించారు. పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లావంశీచంద్‌రెడ్డి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి క్షీరాభిషేకం చేయించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ ఈఓ స్నేహలత, ట్రస్టీ శిరోలీలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్‌కుమార్‌రెడ్డి, యాట నర్సింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, కృష్ణానాయక్, బాలరాజ్, భాస్కర్‌నాయక్, అరుణ్ కుమార్, అర్చకులు తదితరులు ఉన్నారు.

కాలుష్య కారక కంపెనీని తొలగించాలి

చేవెళ్ల: పర్యావరణానికి ప్రమాదకరంగా మారిన కాలుష్య కంపెనీని తొలగించాలని ప్రజలు డిమాండ్ చేశారు. మండల పరిధి అంతారం సమీపంలో మరీన్ ఫుడ్స్, ఫీడ్స్ పేరుతో నిర్వహిస్తున్న చికెన్, ఫీస్, వేస్టేజ్ ప్లాంట్‌కు వ్యతిరేకంగా దసరా రోజున.. ఆ గ్రామస్తులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కంపెనీతో దుర్వాసన వస్తోందని, దాంతో పిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అందరికీ ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని వాపోయారు. పర్యావరణ దెబ్బతింటోందన్నారు. వ్యర్థాలను భూమిలో పాతి పెట్టడం వలన పంట పొలాలపై ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. ఇదే విషయమై పలుమార్లు.. అధికారులు, నాయకులకు ఫిర్యాదు చేశామని, అయిన ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలుష్య కారక కంపెనీని తొలగించాలని కోరారు.


నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

బలమున్నోడిపై గురి..

- స్థానిక సమరం వేల.. సమర్థుల వేట
- గెలుపు గుర్రాల కోసం పార్టీల వడపోత
- పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి
- ప్రశ్నార్థకంగా ఫార్మా బాధితుల మద్దతు

యాచారం: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోటీ చేసే రేసుగుర్రాలపై రాజకీయ పార్టీలు వడపోతకు సిద్ధమయ్యాయి. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీలుగా బరిలో దిగేందుకు ఆశావహులు ఇబ్బడిముబ్బడిగా ఉన్నప్పటికీ.. అందులో సమర్థులను గుర్తించే పనిలో ఉన్నాయి. మరో మూడేళ్ల కాలంలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో.. ప్రస్తుత పంచాయతీలో నెగ్గితే.. ఎమ్మెల్యేలుగా గెలుపొందడం సులభమనే ధీమాతో ఆయా పార్టీల నేతలు ఉన్నారు. అందులో భాగంగానే.. తమ మద్దతుదారులను గట్టెక్కించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించడం, ఈ నెల 8న వాటిపై హైకోర్టులో తీర్పు వెలువడే అవకాశం ఉన్నప్పటికీ.. తీర్పు ఎలా వచ్చినా.. పోటీకి సై అనే విధంగా పార్టీలు ప్రణాళికలు రూపొందిస్తున్నాయి.

అభ్యర్థులే కరువు

యాచారం మండలంలో 24 గ్రామ పంచాయతీలు, 14 ఎంపీటీసీలు, ఒక జెడ్పీటీసీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ పోటీలో ఉండే ఆశావహులకు అంగ, అర్థబలమున్న వారిని నిలబెడితే ఫలితాలు వస్తాయనే అభిప్రాయం రాజకీయ పార్టీల్లో ఉంది. పేరున్నప్పటికీ.. ఆర్థిక బలం లేకపోతే శ్రమ వృథా అని భావిస్తున్నాయి. మేజర్ గ్రామాలైన నందివనపర్తి, యాచారం, నక్కర్తమేడిపల్లి, మాల్, చింతపట్ల, గునుగల్, మంతన్‌గౌరెల్లి, మొండిగౌరెల్లి, చింతుల్ల, తక్కళ్లపల్లి, నల్లవెల్లిలో రిజర్వేషన్లను పరిశీలిస్తే కొన్ని పార్టీలకు అభ్యర్థులే లేరు.



తాడిపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం

వారి మద్దతు ఎవరికి?

ఫార్మాసిటీకి భూములు సేకరించిన నక్కర్తమేడిపల్లి, నానక్‌నగర్, తాడిపర్తి, కుర్మిద్ద గ్రామాల రైతులు ఎవరికి మద్దతు ఇస్తారనే అయోమయం నెలకొంది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం.. ఈ గ్రామాల్లో పది వేల ఎకరాలకు పైగా అసైన్డ్, పట్టా భూములను సేకరించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లింది. ఎనిమిది వేల ఎకరాల వరకు సేకరించింది. 2,211 ఎకరాల పట్టా భూములను రైతుల అంగీకారం లేకపోయినా.. స్వాధీనం చేసుకొని, పరిహారం డబ్బులను అథారిటీలో జమ చేసింది. అనంతరం పట్టా బాధితులైన 900 మందికి పైగా రైతుల పేర్లను పట్టా భూమి రికార్డుల్లోంచి తొలగించి, టీజీఐఐసీ పేరిట మార్చింది. ఇదే విషయమై బాధిత రైతులు నాలుగేళ్లుగా కోర్టుల చుట్టు తిరుగుతున్నా.. ఫలితం లేకపోయింది. గత ప్రభుత్వం అలా చేస్తే.. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు దాని గురించి పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. బీజేపీ, సీపీఎం పార్టీలు సహకరించడం లేదంటూ విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జరగనున్న స్థానిక ఎన్నికల్లో.. ఈ గ్రామాల వారు ఎవరికి అండగా నిలుస్తారో ప్రశ్నార్థకంగా మారింది.